www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

శనివారం

17 మే 2025

AN LAW FIRM
Registered Office at H.No: 36-A-72, block A , Road no :03, Papi reddy nagar, Jagathgiri Gutta, Hyderabad 500037
99638 06348

# 20వ వర్ధంతి



స్వ.శే.పండి పెద్ద బాలమల్లు –స్వ.శే లక్ష్మమ్మ



స్వ.శే.కలప రాణి (యాదమ్మ)



# స్వ.శే.పండి దశరథ గారు

మరణం 17.05.2005

భార్య
**పండి సైదమ్మ**

కుమారుడు -కోడలు
**పండి నరేష్-ఆమని**

మనవల్లు
**రేయాన్ష్- షన్విక్**

**అక్కలు-భావలు**
రింగు వెంకటనర్సమ్మ-రోషయ్య
ఎడెల్లి అనసూర్య–బాలయ్య
కలప శోభ–సత్యానందం

**మేన అల్లుళ్లు**
ఎడెల్లి వెంకన్న – అనూష
ఎడెల్లి బషీర్ – సరిత
ఎడెల్లి ఖలీద్ – హమీద
రింగు వెంకట్ – మేరి
కలప యేసురత్నం – శోభ
రింగు సురేష్– అశ్విని
కలప డేవిడ్

**మేన కోడలు**
కలప దేవి రాణి


**అక్క :** బందెల వెంకటమ్మ

**కూతుర్లు – అల్లుళ్లు**
బందెల పద్మ– యాదగిరి
పెద్దల్లపల్లి ప్రమీల – జైపాల్
పెంజర్ల ప్రశాంతి – లనర్సింహ్మా
కొమ్ము సంతోష – బలరాం

www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
శనివారం 17 మే 2025

విలేఖరులు కావలెను

కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003



# సాగుకు సిద్ధంగా ఉండాలి

- వ్యవసాయ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
- విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలి
- నకిలీ విత్తనాలు, రైతులను మోసం చేసే కంపెనీలు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కలంజ్యోతి, హైదరాబాద్ :** వానాకాలం పంటల సాగుకు సన్నద్ధంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయాధికారులను ఆదేశించారు. అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడేన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నకిలీ విత్తనాలు, రైతులను మోసం చేసే కంపెనీలు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.శుక్రవారం సచివాలయంలో వ్యవసాయశాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వానాకాలం పంటల సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటికే అన్ని జిల్లాల్లో సరిపడే

మిగతా 6లో



# పిల్లలమర్రిలో అందాల సవ్వడి



7లో



6లో

## మూడేళ్ల విద్యుత్ అవసరాలపై దృష్టి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- రెవెన్యూ మంత్రి పొంగులేటి
- తహసీల్దార్ మొదలు సీసీఎల్ఏ, ఆపై స్థాయిలో అప్పీల్ కు అవకాశం
- నాలుగు పైలట్ మండలాల్లో 13వేల దరఖాస్తులు
- 30లోగా ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం..

6లో



## త్వరలోనే భూ భారతి ట్రిబ్యునల్

## తుది అంకానికి కాళేశ్వరం విచారణ

- రెండు వారాల పాటు ఇక్కడే
- కేసీఆర్, హరీశ్, ఈటలను విచారించనున్న పీవీ ఘోష్





6లో

# దార్శనికుడు దశరథ మహారాజ్

- రాజకీయం, వ్యవసాయంలో సరికొత్త చరిత్ర
- అజరామం ఆయన ఘనత
- అజాత శత్రువు.. అందరివాడు
- ఎదురించే నైజం.. సాయం చేసే గుణం
- బహుజనుల ఆత్మ గౌరవ ప్రతీక

## నేడు మహారాజ్ 20వ వర్ధంతి



**కలంజ్యోతి, నాగారం :** అమ్మానాన్న చూపిన బాటలో రెక్కల కష్టంతో వ్యవసాయాన్ని నమ్ముకొని పది మందికి సాయం చేస్తూ బతకడం.. కుటుంబ పరిస్థితుల కారణంతో అక్షరాలకు దూరమైనా తన నిశిత పరిశీలనతో సమాజాన్ని చదివి పది మందిని ఏకం చెసి ముందుకు నడిచిన జ్ఞానం.. ఆకలితో వున్నా ఆత్మ గౌరవంతో బతికే నైజం.. నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా నిలబడిన త్యాగం కలగలిపిన నాయకుడు.. తను దూరమై దశబ్దాలు గడిచినా.. తనకు తానే సాటి అని నిరూపించిన వ్యవసాయంలోనైనా.. ఆపదలో వున్నవారికి అండగా నిలబడే దయా గుణంలోనైనా నేటికీ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్న మకుటం లేని మహారాజు పండి దశరథ. ఒక సామాన్యుడి నుంచి అసమాన నేతగా ఎదిగి ఫణిగిరి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆయన ప్రస్థానంపై ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం..

### మచ్చలేని నాయకుడు..

దళితులకు రాజకీయాలలో ప్రాధాన్యం అంతంత మాత్రమే ఉన్న 90వ దశకంలో ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేకున్నా మచ్చలేని నాయకుడిగా ప్రజా అభిమానం చురగొన్న దళిత నాయకుడు దశరథ. కమిట్మెంట్ గల కాంగ్రెస్ నాయకుడిగా పార్టీ లైన్ ప్రకారం పనిచేసిన నాయకుడు ఆయన. నాడు తెలుగుదేశం పార్టీ హవా నడుస్తున్న కాలంలో తన వ్యక్తిగత ప్రతిష్టకు తోడు కాంగ్రెస్ పార్టీ సహకారంతో తన సతీమణి సైదమ్మను వార్డ్ మెంబర్ గా గెలిపించుకొని రాజకీయాల్లో తను అందరివాడినని అజాత శత్రువునని నిరూపించాడు. పార్టీ మారమని ఎన్ని నజరానాలు ఇస్తామన్నా, ఎన్ని ఒత్తిళ్లు తెచ్చినా బతికినన్నినాళ్ళు ఒకటే జెండా ఒకటే ఎజెండాగా బతికిన నాయకుడు. అందుకే నేటికీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అన్న మరణం పార్టీకి తీరని లోటు అని నేటికీ ఆయన్ను స్మరించుకుంటారు.

### నిగర్వి.. నిరాడంబరుడు..

నిండు చంద్రుడిలాంటి రూపం. మోముపై చెదరని చిరునవ్వుతో ప్రతి ఒక్కరిని ప్రేమతో పలకరించి ఆపద అని తన ఇంటి తలుపు తడితే అండగా నిలిచి ఆదుకునే ప్రేమతత్వం ఉన్న మానవతామూర్తి పండి దశరథ. తను బతికినన్నినాళ్లు ఒకరికి సాయం చేసే స్థానంలో ఉన్నా కాసింత గర్వం లేకుండా చిన్నా, పెద్దలను గౌరవిస్తూ పేరుకు తగ్గట్టే దశరథ మహారాజ్ అని పేరుగాంచాడు. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఇటు రాజకీయ రంగంలో, అటు వ్యవసాయ రంగంలో ఎదుగుతున్న ఆయన ప్రమాదవశాత్తు మరణించడం కుటుంబ సభ్యులకు, రక్త బంధువులకు గ్రామ ప్రజలకు తీవ్ర విషాదాన్ని మిగిలించిందని చెప్పవచ్చు. ఆయన దూరమై నేటికీ 20 ఏండ్లు గడిచినా ఆయన జ్ఞాపకాలు ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నాయంటారు. మా కోసం మళ్ళీ ఆ దశరథ మహారాజ్ రావాలని ఆయనపై అచెంచలమైన అభిమానాన్ని చూపిస్తారు.

### తండ్రి బాటలో తనయుడు..

తనని నముకున్నవాళ్లకు అండగా నిలబడటం.. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టమైనా ఎదురు నిలిచి కొట్లాడటం లాంటి లక్షణాలను తండ్రి నుంచి పునికి పుచ్చుకున్న ఆయన కుమారుడు నరేష్ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు నిలబెడుతున్నాడు. అల్లారు ముద్దుగా పెంచి తన కలల సౌదానికి దారి చూపే కన్నతండ్రి అకాల మరణంతో తన కలలన్ని ఛిద్రమైన తరుణంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని తన తల్లి సైదమ్మ అండతో, భార్య ఆమని సహకారంతో తను ఎంచుకున్న లక్ష్యం చేరుకొని నేడు న్యాయవాద వృత్తి చేపట్టాడు. నమ్ముకున్న వారికి వెన్నుదన్నుగా వుంటూ అఛేతనులకు అండగా ఉండాలని తనకు జన్మనిచ్చిన ఊరి బాగుకోసం తన శక్తి మేరకు ఏదన్నా చేయాలని, అవసరం ఎలాంటి అయినా ఆత్మగౌరవంతో బతుకుతూ తండ్రికి తగ్గ తనయుడు నరేష్ అని పేరుగాంచాడు.

### స్ఫూర్తి ప్రదాత..

**పండి పెద్ద బాలమల్లు- లచ్చమ్మ పుణ్య దంపతులకు జన్మించిన దశరథ చిన్ననాటి నుండే కష్టపడే తాత్వాన్ని అలవర్చుకున్నాడు. ఎన్నడూ ఒకరి నుంచి సహాయం ఆశించని ఆయన ఇతరులకు సహాయం చేయడంలో ముందుండేవాడు. నాటి పరిస్థితుల్లో వ్యవసాయం చేయడం కష్టతరం అనుకున్న తరుణంలో వ్యవసాయంలో నూతన ఒరవడి సృష్టించి ఔరా అనిలించేలా చేసిన గొప్ప కర్శకుడు ఆయన. నాడు వ్యవసాయ రంగంలో ఆయన వేసిన అడుగులు నేటికీ ఎందరో యువ రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. భూమిని నమ్ముకుంటే తరతరాలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నిరూపించిన ఆదర్శ రైతు ఆయన.**



# యువతి వివాహానికి బీటీఆర్ చేయూత

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన మల్లామరి దేవరాజు రేణుక కూతురు మహన్వి (శివాని) శ్రీనివాస్ వివాహనికి టేక్ మంచాలు, రూ.10వేల విలువైన వస్తువులను బీటీఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేసినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని పేద కుటుంబలా ఆడపడుచుల వివాహలకు ఎల్లపుడు సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటామన్నారు. ఈ విషయమై గ్రామాల్లో యువకులు, సేవా ప్రతినిధులు సమాచారమాందించాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు బోయిని రంజిత్, కర్ల అరుణ్, కర్ల లక్ష్మణ్, కట్ట నరసింహారెడ్డి, సందవేని శేఖర్, మందల నరేందర్, మల్లమరిరాజు, మల్లమరి మధు, మళ్ళమరి సురేష్, గుడెల్లి అజయ్, గుడెల్లి ప్రకాష్, లకపాక నర్సయ్య, జంగిటి అజయ్, లకపక శ్రీకాంత్, కుర్ర రాజయ్య, మల్లమారి రాజు, అజి తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని గాలిపల్లి గ్రామంలో కేంద్ర మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ నిధుల నుంచి రూ.5లక్షల మంజూరు చేశారు. దీంతో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు సుదగోని శ్రీకాంత్ శుక్రవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు గజ్జెల శ్రీనివాస్ గౌడ్, బూత్ అధ్యక్షుడు కోమటిరెడ్డి శ్రీనివాస్, మంత్రి అరుణ్, నాయకులు సుదగోని నారాయణగౌడ్, గోవికారి గణేష్, సుదగోని వినోద్, ఎంద్ర సాయిగణేష్, మంత్రి వెంకటేష్, పొన్నాల సంపత్, గోకులకొండ కిరణ్, చక్రాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్య



**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంతోని జవారిపేట గ్రామానికి చెందిన మెర్గు సంతోష్ గౌడ్ (35) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... సంతోష్ గౌడ్ శుక్రవారం గాలిపల్లి పెద్దమ్మ తల్లి ఆలయ ఆవరణ సమీపంలో తన వాహనంలో ఆపస్మారక స్థితిలో ఉన్నాడు. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కాగా.. సంతోష్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడికి భార్య జ్యోతి, కుమార్తెలు శృతి, హర్షిత, కుమారుడు విశిత్ ఉన్నారు.



## లేగదూడల అక్రమ రవాణ

### వాహనం స్వాధీనం, ముగ్గురు అరెస్ట్

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలో శుక్రవారం రాంనగర్ తండా వద్ద అక్రమంగా తరలిస్తున్న మూడు లేగ దూడలను వంగర పోలీసులు పట్టుకున్నారు. జూన్ 7న జరగనున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని లేగదూడలను తరలిస్తున్న సమయంలో వంగర పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. వంగర ట్రైనీ ఎస్సై హేమలత నేతృత్వంలో కానిస్టేబుళ్లు రాజు, రమేష్ వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో రొటీన్ పట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సిద్దిపేట – హనుమకొండ ప్రధాన రహదారిపై ఒక బొలెరో వాహనంలో ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు గుర్తించారు. వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో మూడు లేగ దూడలు కనిపించాయి. కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన జాఫర్, ఇబ్రహీం, కనకం సదానందంను విచారించగా పశువులను వివిధ ప్రాంతాల నుంచి సేకరించి బక్రీద్ సందర్భంగా అధిక లాభం పొందే ఉద్దేశంతో ఇతర జిల్లాలకు అక్రమంగా తరలిస్తున్నట్టు తెలిపారు.



## జర్నలిస్టు తాహెర్ కు నివాళి

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెం దిన రాష్ట్రీయ సహారా ఉర్దూ దిన పత్రిక విలేకరి ఖాజా తాహెర్ నిజామొద్దీన్ అహ్మద్ అకాల మృతి పట్ల టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు నివాళులర్పించారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని జర్నలిస్టు గృహానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుగా విధులు నిర్వర్తిస్తున్న తాహెర్ అకాల మృతి జర్నలిస్టు లోకానికి తీరనీ లోటన్నారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) సీనియర్ నాయకులు విజయ్ కుమార్, కందికొండ మోహన్, కొండకింది మాధవరెడ్డి, తాలూకా కార్యదర్శి సాయిలు సాగర్, కార్యనిర్వాహక కార్యదర్శి మొహమ్మద్ దర్వేష్, సభ్యులు మొహమ్మద్ నజీర్ అహ్మద్, ముబీన్ అహ్మద్ ఖాన్, రాష్ట్రీయ సహారా ఉర్దూ దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ షేక్ ఫరీద్ అహ్మద్, సియాసత్ దినపత్రిక విలేకరి మొహమ్మద్ బాసిత్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మైక్రో ఫైనాన్స్ అప్పుల బాధతో యువకుడి మృతి



**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మైక్రో ఫైనాన్స్ అప్పుల భారం తాళలేక ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల కిరణ్ (35) మనోవేదనతో శుక్రవారం మృతిచెందాడు. మేస్త్రీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కిరణ్ ఐదు మైక్రో ఫైనాన్స్ సంస్థల నుంచి రూ.మూడు లక్షల వరకు రుణం తీసుకున్నాడు. ఇటీవల అతడు గాయపడడంతో పని చేయలేక అప్పులు తీర్చలేక తీవ్ర ఒత్తిడిలోకి వెళ్లిపోయాడు. చివరిసారిగా భార్య రుచితకు 'టెన్షన్ అవుతోంది' అని చెప్పిన అతడు మరుసటి రోజు శవంగా కనిపిం చాడు. కిరణ్ మృతితో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.



# పంట నీటి తడులపై అవగాహన

### పోతారంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**కలంజ్యోతి, మల్యాల :** పొలాస వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తో అనుసంధానమై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం పోతారం గ్రామంలో నిర్వహించారు. డాక్టర్ ఈ.రజినీకాంత్, అగ్రోనోమి శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు సాగు నీటి యాజమాన్యం, పంట మార్పిడి, చెట్లను పెంచడం పార్యవరణాన్ని కాపాడడం మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. వరి పంటలో నీటి తడులు పంట ఏపే దశలలో ఇస్తే అధిక దిగుబడులు సాధించి నీటిని ఆదా చేయవచ్చు అనే అంశం మీద రైతులకు వివరించారు. కార్యక్రమంలో డా.ఎన్ సాయినాథ్, మండల వ్యవసాయ అధికారి చంద్రదీపక్, , వ్యవసాయ విస్తరణ అధికారి ఈ.శ్రీనివాస్, విత్తనా అధికారి కే. శ్రీకాంత్, పొలస వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఉదయ సాయి కిరణ్, స్నిగ్ధ, ఏఈవోలు ఎన్ కారుణ్య కుమార్, మాజీ ఎంపీటీసీ గంగాధర్, ఎ.సాగర్ రావు, ఎం. ఆదిరెడ్డి, డి.గంగాధర్, టి.రామారావు, టి. ప్రతాప్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## డెంగీ నివారణకు కృషి చేయాలి

### వైద్యాధికారి సరోజ

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** డెంగీ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యాధికారి సరోజ పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజలను చైతన్యం చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో దోమలు నివారణించి డెంగీ జ్వరం రాకుండా కాపాడవచన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ భద్రయ్య, హెల్త్ సూపర్ వైజర్లు రామెల్, కీర్య, ప్రేమలత, నర్సింగ్ ఆఫీసర్ ఎస్తేర్, హేమలత, ఫార్మసిస్ట్ లీలరాణి, వైద్య సిబ్బంది, సురేందర్, లింగమూర్తి, సరియా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






## జానమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కలంజ్యోతి, నాగారం:** నాగారం మండలంలోని ఫణిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడిశాల అనిల్ మేనత్త గుండ్ల జ్ఞానమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్ఞానమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు స్వరూప సంజీవరెడ్డి, నాగు సరస్వతి, వెంకన్న, జంగిల్ ఉపేందర్ రావు, వల్లాల భానుప్రకాష్, వల్లాల రామయ్య, కలెట్ల పెల్లి రాములు, పులిగిల్ల వీరమాల్లు యాదవ్, తిగుల్ల వెంకన్న, పెరమండ్ల జాన్ వెస్లీ, సంపతి, యాకయ్య, సోమయ్య, లింగమల్లు తదితరులు పాల్గొన్నారు. కాగా.. కుటుంబానికి భరోసాగా జంగిల్ ఉపేందర్ రావు 50 కేజీల బియ్యం అందజేశారు.

### హనుమాన్ స్వాములకు

## అన్నదానం..

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** మండలంలోని జల్లి గ్రామంలో శుక్రవారం హనుమాన్ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అమీనాబాద్ సొసైటీ డైరెక్టర్ భూక్యాహుసైన్ నాయక్, దొంతరాబోయిన కొమ్మలు, ఎన్ హెచ్ఆర్ సీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్, చెన్నారావుపేట మండల కమిటీ సభ్యులు నూనె తిలక్, వెంకటేశ్వర్లు, నరేష్, సాత్విక్, కొంకల రామ్ చరణ్, బిట్ల శీను తదితరులు పాల్గొన్నారు



# వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

### ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ అయ్యూం



**కలంజ్యోతి, చెన్నారావుపేట :** ఈనెల 18న వక్ఫ్ బోర్డు చట్టం రద్దు చేయాలని నిర్వహించే శాంతియుత ర్యాలీని విజయవంతం చేయాలని ముస్లిం మైనార్టీ సంఘం మండల అధ్యక్షుడు మహమ్మద్ అయ్యూం కోరారు. శుక్రవారం మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామంలోని మజిదే మహమ్మదీయ మసీదులో ముస్లింలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన వక్ఫ్ బోర్డు చట్టం రద్దుకై ఈ నెల 18న వరంగల్ పట్టణంలో శాంతియుత ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే సాయంత్రం 6.30 గంటలకు ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్స్ లో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా సదర్ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు ప్రతినిధి హజ్రత్ మౌలానా ఖాలీద్ సైఫుల్ల రెహమానీ సాహెబ్ పాల్గొంటున్నారని తెలిపారు. గ్రామాలలోని ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పేష్ ఇమామ్, మహమ్మద్ ఇజాస్, అన్సారి, సదర్ సాబ్ పటాన్, యాకూబ్, సయ్యద్ కరీం, మహమ్మద్ యాకూబ్, ఫయాజ్ పాషా, ఖాజా పాషా, అబ్దుల్ రెహాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనల మేరకే ఇసుక తీయాలి

### కలెక్టర్ కుమార్ దీపక్

**కలంజ్యోతి, మంచిర్యాల :** జిల్లాలో ఇసుక తీసేందుకు నిబంధనల మేరకు అనుమతులు జారీ చేయనున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల కలెక్టరేట్ చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి జిల్లాస్థాయి ఇసుక నిర్వాహణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో ఇసుక తీసేందుకు వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి నిబంధనలకు లోబడి అనుమతులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈక్రమంలో అందిన దరఖాస్తులపై జిల్లా రెవెన్యూ, నీటిపారుదల, భూగర్భ జల, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయ, మైన్స్, జియోలజీ, టీజీఎండీసీ శాఖల సమన్వయంతో సమగ్ర విచారణ జరిపి అనుమతి జారీ చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని తెలిపారు. సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఆర్పీఎఫ్ 'కే–9'రోలో మృతి!

### కర్రెగుట్టలో కీలకంగా వ్యవహరించిన జాగిలం

**రాయ్‌పూర్ :** తెలంగాణ-చత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ లో కీలకంగా వ్యవహరించి సీఆర్పీఎఫ్ 'కె-9రోలో'శునకం మృతి చెందింది. శుక్రవారం శునకానికి జవాన్లు అంత్యక్రియలు నిర్వహించారు. ప్రత్యేక ఆపరేషన్ సందర్భంగా తేనెటీగలు అకస్మాత్తుగా దాడి చేయడంతో ఈ శునకం తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. తేనెటీగల దాడి అనంతరం తీవ్రంగా గాయపడ్డ రోలోను బతికించేందుకు వైద్యులు తీవ్రంగా శ్రమించినా ఫలితం లేకపోయింది. ఏప్రిల్ 2024లో సీఆర్పీఎఫ్ బెటాలియన్ లో రోలోను మోహరించారు. 2023 ఏప్రిల్ 5న జన్మించిన రోలో డీబీటీఎస్ ఇన్ఫాంట్రీ పెట్రోలింగ్, పేలుడు పదార్థాల గుర్తింపు వంటి వాటిలో ప్రత్యేక శిక్షణ అందించారు. అనంతరం సీఆర్పీఎఫ్ 228 బెటాలియన్ లో నియమించారు. కర్రెగుట్టల్లో నక్సల్స్ ఆచూకీ కనిపెట్టడంలో ఈ శునకం కూడా కీలక పాత్ర పోషించి ఆర్మీకి వెన్నుదన్నుగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు.







## ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బంది ఉండకూడదు

**కలంజ్యోతి, నర్సంపేట :** ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకూడదని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై అధికారులు, ఐకేపీ, కో ఆపరేటివ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే మిల్లర్లపై చర్యలు తప్పవు హెచ్చరించారు. సేకరించిన ధ్యాన్యాన్ని ఆలస్యం లేకుండా మిల్లులకు పంపించాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో మిగతా ప్రాంతాల్లో ధాన్యం సేకరణ దాదాపు పూర్తయినందున నర్సంపేట నియోజకవర్గంపై అధికారులు పూర్తిగా శ్రద్ధ వహించాలన్నారు. సమావేశంలో డీసీఎస్ఓ కిష్టయ్య, డీఎం సివిల్ సప్లయి సంధ్యారాణి, డీఆర్డీఓ కౌసల్యదేవి, డీసీఓ నీరజ, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రులకు నిరసన సెగ

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా కుంటాల మండలంలో పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్కకు నిరసన సెగ తగిలింది. రాష్ట్రంలో కొన్ని మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి భూభారతి కార్యక్రమాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యం లో నిర్మల్ జిల్లాలోని కుంటాల మండలాన్ని పైలెట్ మండలంగా ఎంపిక చేశారు. కాగా, శుక్రవారం మండల కేంద్రంలో భూభారతి అవగాహన కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర మంత్రులకు బీఆర్ఎస్ తోపాటు పలువురు రైతుల నుంచి నిరసన సెగలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో చేస్తున్న జాప్యం, అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులను పోలీస్ స్టేషన్కు తరలించారు.



## ముగ్గురు స్లీపర్ సెల్స్ అరెస్ట్!

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్ పోలీసులు బుద్గాంలో ముగ్గురు ఉగ్రవాద సహాయకులను శుక్రవారం అరెస్టు చేశారు. వీరంతా లష్కరే తోయిబాకు స్లీపర్ సెల్స్ గా పని చేస్తున్నట్లు వెల్లడించారు. అరెస్టు అయిన వారి పేర్లు ముజమ్మిల్ అహ్మద్, ఇష్ఫాక్ పండిట్, మునీర్ అహ్మద్ గా తెలిపారు. వీరిని కవూసా నర్బల్ ప్రాంతం నుంచి అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి ఒక పిస్టల్, గ్రెనేడ్ ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. జమ్మూశివార్లలోని భద్రతా దళాలు ఒక మోర్టార్ షెల్ ను కనుగొని నిర్వీర్యం చేశాయి. పాక్ వైపు నుంచి ఇటీవల ప్రయోగించబడ్డ మోర్టార్ షెల్ అయి ఉండవచ్చని అధికారులు వివరించారు. గ్రామ ప్రజల సమాచారంతో మోర్టార్ షెల్ ను నిర్వీర్యం చేశామన్నారు

6

కలంజ్యోతి

శనివారం 17.05.2025 General News

# తుది అంకానికి కాళేశ్వరం విచారణ

**కలంజ్యోతి, హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో చేపట్టిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణ కోసం ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ తుది అంకానికి చేరింది. శుక్రవారం హైదరాబాద్ చేరుకున్న కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ రెండు వారాల పాటు ఇక్కడే ఉండనున్నారు. ఈ నెల 31తో కాళేశ్వరం కమిషన్ గడువు ముగియనున్నది. దాంతో ఆ లోపే విచారణ పూర్తి చేసి ప్రభుత్వానికి తుది నివేదిక ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. విచారణలో భాగంగా కమిషన్ ఇప్పటికే పలుమార్లు బ్యారేజీల నిర్మాణంలో భాగస్వాములైన ఈఎన్‌సీలు, చీఫ్ ఇంజినీర్లు, అధికారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. ఈ క్రమంలో కీలక సాక్ష్యాధారాలను కూడా సేకరించింది. ఈ దఫా మిగిలి ఉన్న అధికారులు, ఇతరులతోపాటు గత ప్రభుత్వ పెద్దలు, కీలక వ్యక్తులను కమిషన్ ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయి. కమిషన్ ఓ వైపు నివేదిక సిద్ధం చేస్తూనే మరో వైపు మిగిలిన విచారణ చేపడుతున్నది. బ్యారేజీల విషయంలో ఇప్పటికే ఎన్డీఎస్ఏ రిపోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. అందులో గత ప్రభుత్వ పెద్దల వైఫల్యాలను ఆధారాలతో సహా ప్రస్తావించింది.

తుది దశ విచారణలో భాగంగా కమిషన్ మాజీ సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్ రావును ప్రశ్నించనున్నది. ఈ క్రమంలో కేసీఆర్ అమెరికా పర్యటన అంశం తెరపైకి వచ్చింది. అయితే విచారణ కీలక దశలో ఉండగా ఆయన అమెరికా పర్యటన ఉంటుందా? లేదా? అనేది ఉత్కంఠగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వ పెద్దల తీరును ఎన్డీఎస్ఏ రిపోర్టు ఆపేక్షించింది. పీసీ ఘోష్ కమిషన్ కూడా త్వరలోనే కేసీఆర్‌ను విచారించనున్నదనే చర్చ జరుగుతున్నది. విచారణకు పిలుస్తుందా? పిలిస్తే ఆయన హాజరవుతారా? అనేది ఆసక్తికరంగా మారింది. కమిషన్ విచారణకు పిలిచే లోపు ఇక్కడే ఉంటారా లేక అమెరికా టూర్‌కు బయలుదేరే అవకాశాలు ఉన్నాయా? అనేది తెలియాల్సి ఉన్నది. మరో వైపు ఇప్పుడు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఎలా ఉండబోతున్నది అనేది ఉత్కంఠగా మారింది.

## మూడేళ్ల విద్యుత్ అవసరాలపై దృష్టి

**కలంజ్యోతి, హైదరాబాద్ :** ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని వచ్చే మూడేళ్ల విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. శుక్రవారం జుబ్లీహిల్స్ లోని తన నివాసంలో విద్యుత్ శాఖ పై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఈ ఏడాది రాష్ట్రంలో అత్యధిక విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరుకుందని ముఖ్యమంత్రి కి వివరించారు. గత ఏడాది తో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందని చెప్పారు. 2025,26 లో డిమాండ్ 18,138 మెగావాట్లకు, 2034..35 నాటికి 31,808 మెగావాట్ల కు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం సీఎం అధికారులకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేషన్లు అలాగే కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలని సూచించారు. భవిష్యత్ లో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుందని వివరించారు. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామన్న ఆయన రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రయోగాత్మకంగా స్మార్ట్ పోల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. సెక్రటేరియట్, నక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. 160 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# సాగుకు సిద్ధంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి



విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సీజన్లో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుందని, రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్లో ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. కల్తీ, నకిలీ విత్తనాల దందాను అరికట్టేందుకు అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ, పోలీస్ విభాగం సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించాలని, రాష్ట్ర సరిహద్దులు అన్ని చోట్ల టాస్కోఫ్ర్స్ నిఘా పెట్టాలన్నారు. రైతులను మోసం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఎవరెవరు కల్తీ విత్తనాలు విక్రయిస్తున్నారు, ఎక్కడ నిల్వలులున్నాయి.. ఎక్కడ నుంచి రవాణా అవుతున్నాయనే వివరాలన్నీ అధికారుల వద్ద సమాచారం ఉందని, ఎవరినీ ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ దందా చేసే వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు పెట్టాలన్నారు. విత్తనాలు, ఎరువులకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మాట్లాడాలని సీఎస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. ఎరువులు, విత్తనాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రైతులకు భరోసానిచ్చారు. ఈసారి ఋతుపవనాలు ముందే వస్తుండడంతో రాష్ట్రంలోనూ వానలు ముందుగానే కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన సూచనలను రైతులు గమనించాలన్నారు. అందుకు అనుకూలంగా సరైన అదనులో పంటలు వేసుకోవాలని, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని రైతులను అప్రమత్తం చేశారు. ప్యాక్డ్ విత్తనాలు తప్ప లూజ్ విత్తనాలు కొనుగోలు చేయొద్దని, విత్తన పాకెట్లు కొనేటప్పుడు తప్పకుండా బిల్లును, పాకెట్ ను పంట కాలం ముగిసేంత వరకు భద్రపరుచుకోవాలని సీఎంసూచించారు. నకిలీ కంపెనీలు, కల్తీ విత్తనాల బారిన పడి రైతులు మోసపోకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖకు ఆదేశించారు.

# త్వరలోనే భూ భారతి ట్రిబ్యునల్




**కలంజ్యోతి, నిర్మల్ :** ధరణి పోర్టల్ తో రాష్ట్రంలో రైతులు నిద్రలేని రాత్రులు గడిపారని రాష్ట్ర రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఈ నిర్వాకం, తొందర పాటు చర్యతో వారి ప్రమేయం లేకుండానే రైతులు శిక్షను అనుభవించారని చెప్పారు. రాష్ట్రంలో రైతుల సమస్యలను అర్థం చేసుకున్న ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం అమలులో భాగంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామనిప్రకటించారు. భూభారతి నాలుగు పైలట్ మండలాల్లో 13 వేల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వీలైనంత వరకూ ఈనెల 30వ తేదీలోగా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని వెల్లడించారు. తహసిల్దార్, ఆర్డీఓ, అదనపు కలెక్టర్, కలెక్టర్, సీసీఎల్ఏ, ఆపై ట్రిబ్యునల్ స్థాయిల్లో అప్పీల్ వ్యవస్థను ఈ చట్టం అనుసరించి రూపొందించినట్లు తెలిపారు. శుక్రవారం నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల్లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తో కలిసి భూభారతి అవగాహన సదస్సుల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రెవెన్యూశాఖ సేవలు సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తుందన్నారు. భూభారతి ద్వారా భూ సంబంధిత సమస్యల పరిష్కారం వేగవంతంగా జరగడమే కాకుండా, రైతులకు నమ్మకమైన భూ సమాచారం అందుతోందని మంత్రి తెలిపారు. వాస్తవిక డేటాతో భూ పత్రాలను సమర్పించడంతో భవిష్యత్తులో హక్కులపై ఆందోళనలు తలెత్తవని స్పష్టం చేశారు. ఉద్దేశ్యపూర్వకంగా భూ సమస్యలను అ పరిష్కృతంగా ఉంచితే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. భూ యజమానుల భూ కమతాలకు మ్యాపులను పట్టాదారు పాసుపుస్తకంలో ముద్రించి ఇస్తామని తెలిపారు. ఆరువేల మంది లైసెన్సు కలిగి ఉన్న సర్వేయర్లను అధికారికంగా నియమిస్తున్నామని చెప్పారు. దీంతో భూముల హద్దుల గుర్తింపు ప్రక్రియ సులభతరం అవుతుందని అన్నారు. అలాగే త్వరలోనే గ్రామ రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని అన్నారు. భూములు ఉన్న ప్రతి ఒక్కరికి భూ భారతి చట్టం ద్వారా రక్షణ ఏర్పడుతుందని తెలిపారు. పట్టా లేని భూములను సాగు చేసుకుంటున్న అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు అందజేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై ఆందోళన వద్దని మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని చెప్పారు. సమావేశాల్లో సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.







# పిల్లలమర్రిలో అందాల సవ్వడి

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రిలో శుక్రవారం మిస్ వరల్డ్ పోటీదారులు పర్యటించారు. వారికి సంప్రదాయ నృత్యాలతో కళాకారులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి, మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, జీఎంఆర్, వీర్లపల్లి శంకర్, చిట్టెం పర్ణికారెడ్డి పాల్గొన్నారు. 16వ శతాబ్దం నాటి రాజరాజేశ్వర సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ విశిష్టతను మిస్ వరల్డ్ పోటీదారులకు చరిత్రకారుడు శివ నాగిరెడ్డి వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో సేకరించిన పలు విగ్రహాల విశిష్టత గురించి తెలిపారు. అలాగే జిల్లా మ్యూజియాన్ని మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. బతుకమ్మలతో వారికి ఘన స్వాగతం పలికారు. స్థానిక మహిళలతో కలిసి పోటీదారులు బతుకమ్మ ఆడారు. పిల్లలమర్రి మహావృక్షం చరిత్ర, విశిష్టతను అటవీశాఖ అధికారి మిస్ వరల్డ్ పోటీదారులకు వివరించారు. మిస్ వరల్డ్ చైనా కంటెస్టెంట్ డీహైడ్రేషన్‌తో కాస్తా అస్వస్థతకు గురయ్యారు.

**ఎక్స్ పీరియం ఎకో పార్క్‌ను సందర్శించిన అందాల భామలు**

హైదరాబాద్ శివారులోని ఎక్స్‌పీరియం ఎకో పార్క్‌ను మిస్ వరల్డ్  2024 ఘన విజేత చెక్ రిపబ్లిక్ క్రిస్టినా పిష్కోవాతో పాటు అమెరికా ఖండ ఓసియానియా మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు శుక్రవారం సాయంత్రం సందర్శించారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లకు ఎక్స్‌పీరియం పార్క్ వద్ద డోల్ వాయిద్యం, గజ్జెలతో సాంప్రదాయంగా స్వాగతం పలికారు. పోటీదారులు ఉత్సాహంగా నృత్యం చేస్తూ ఈ సందర్శనలో భాగస్వాములు అయ్యారు. అధికారులు వాహనాల్లో వారిని తీసుకువెళ్లి ఎక్స్‌పీరియం పార్క్ ప్రదేశాలను చూపించారు.





## అందాల భామలు!
## మన డ్రెస్ లతో మెరిసే!

**కలంజ్యోతి, హైదరాబాద్ :** ప్రపంచ అందాల పోటీల్లో భాగంగా  భూదాన్ పోచంపల్లిలో సందడి చేసిన ముద్దుగుమ్మలకు  డ్రెస్సులు  రూపొందించిన వారు ఎవరో కాదు మన వికారాబాద్ కు చెందిన మఠం వైద్య నాథ్ (సీనియర్ జర్నలిస్టు) కూతురు ఎం. స్వాతి. ఆమె గత 6 ఏళ్ల క్రితం హైదరాబాద్ లో మైరీతి, తరం  అనే డిజైనర్ పేరుతో స్వంత సంస్థను ఏర్పాటు చేసి విదేశీ వనితలకు, నటీమణులకు, ఉన్నత స్థాయిలో ఉన్న వారికి వారు సూచించిన విధంగా  అందమైన డ్రెస్ లను తయారు చేసి అందజేస్తున్నారు. ఈ క్రమంలో మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్న 40 మంది ముద్దు గుమ్మలకు వారి అభిరుచి కి అనుగుణంగా డ్రెస్ లను రూపొందించారు. ప్రత్యేకంగా పోచంపల్లి, నారాయణపేట చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలను వాడి ఆకర్షనియమైన డిజైన్ లను తయారు చేయడంలో వీరు ప్రత్యేకత చాటుకున్నారు. పోచంపల్లిలో జరిగిన కార్యక్రమంలో అందాల భామలు ఈ డ్రెస్ లు ధరించి అలరించారు. డ్రెస్ లు రూపొందించటం లో వీరు నెల రోజులుఎంతో కష్టపడ్డారు. స్వాతి తో పాటు తరం. మైరీతి మరో వ్యవస్థాపకులు  మితుల్ నిర్వాహకులు ఎం మహేంద్ర, ఎం మానస, వారి డిజైనర్స్ మౌనిక , రమ్య ఇతర సిబ్బంధి ఎంతో కష్టపడ్డారు.  పోటీల్లో పాల్గొన్న భామలు వేసుకున్న డ్రెస్ లు వీక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి.  ప్రపంచ సుందరాంగులు తరం, మైరీతి యాజమాన్యం, సిబ్బందిని అభినందించారు.



# రామాయణలో కాజల్ అగర్వాల్

హీరోయిన్ కాజల్ అగర్వాల్ చాలా రోజుల తర్వాత సత్యభామ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకున్నది. అయితే ఈ భామ తాజాగా మరో బంఫరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం రామాయణలో కాజల్ ఛాన్స్ కొట్టేసినట్లు తెలుస్తుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాలో కాజల్ రావణుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనున్నారు. నితీష్ తివారి 'రామాయణ' ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి నటీనటుల ఎంపికపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి ఖరారయ్యారు. ఇప్పుడు మండోదరి పాత్ర కోసం కాజల్ అగర్వాల్‌ను ఎంపిక చేసినట్లు వార్తలు వస్తున్నాయి. కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. ఆమె నటనకు మంచి గుర్తింపు ఉన్నది. 'మగధీర', 'డార్లింగ్', 'బృందావనం' వంటి తెలుగు చిత్రాలతో పాటు, 'సింగం', 'స్పెషల్ 26' వంటి హిందీ చిత్రాల్లోనూ ఆమె తన ప్రతిభను చాటుకున్నారు. ఇప్పుడు 'రామాయణం' వంటి ప్రతిష్టాత్మక చిత్రంలో మండోదరి వంటి బలమైన పాత్రలో ఆమె ఎలా మెప్పిస్తారో చూడాలి. మండోదరి పాత్ర రామాయణంలో ఒక ముఖ్యమైన పాత్ర. ఆమె రావణుడికి మంచి సలహాలు ఇస్తూ, ధర్మం వైపు నిలబడే ప్రయత్నం చేస్తుంది. తన భర్త తప్పలను ఎత్తిచూపుతూ, సీతను తిరిగి రాముడికి అప్పగించాలని సూచిస్తుంది. కాబట్టి, ఈ పాత్రకు కాజల్ వంటి అనుభవం ఉన్న నటి అయితే మరింత న్యాయం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.